పాత పంటలతోనే ఆరోగ్యం

బండ్లకు మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

ఝరాసంగం, జనవరి 20 : ఒకప్పుడు చిరుధాన్యాలు తిన్న వాళ్లు ఆరోగ్యంగా ఉన్నారని ఇప్పుడు డాక్టర్లు సైతం చిరుధాన్యాలను తినాలంటున్నారని, పాత పంటలతో ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రధానోపాధ్యాయుడు బసప్ప అన్నారు. 25వ పాత పంటల జాతరలో భాగంగా సోమవారం మండల పరిధిలోని పొట్టిపల్లిలో నిర్వహించారు. మాజీ సర్పంచ్ సిద్దన్న పటేల్ బండ్లకు పూజలు చేసి జాతరను ప్రారంభించారు. గ్రామంలోని వీధి వీధినా బండ్లను ఊరేగిస్తూ ఆటపాటలతో కొనసాగింది. జాతర కో-ఆర్డినేటర్ డీడీఎస్ వినయ్ కుమార్ మాట్లాడుతూ పాత పంటలైన కొర్రలు, సామలు, సజ్జలు, జొన్నలు, తైదలను సాగు చేసి వాటిని తినేవారని ఇప్పుడు వాణిజ్య పంటలను సాగుచేస్తున్నారని అన్నారు.

ఎవరైనా రైతులు పాత పంటలను సాగు చేయాలనుకుంటే వారికి విత్తనాల సాయం చేస్తామన్నారు. పిల్లలకు పాల పంటల వ్యవసాయం గురించి తెలియచేయడం వల్ల ముందు తరాలకు ఆరోగ్యవంతమైన తిండిని అందించవచ్చన్నారు. కార్యక్రమంలో డీడీఎస్, కేవీకే ఉద్యాన శాస్త్రవేత్తలు శైలజ గోగు, గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

నియోజక వర్గ అభివృద్ధికి కృషి

సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సగర ఉప్పర సంఘం సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి, జనవరి 20 : సంగారెడ్డి నియోజకవర్గంలో నిలిపివేసిన ప్రభుత్వ పనులను వెంటనే ప్రారంభించాలని సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి కోరుతానని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. సోమవారం సంగారెడ్డి పట్టణంలోని విద్యానగర్ కాలనీలో సగర ఉప్పర సంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా సగర ఉప్పర సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం కేసీఆర్ పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని తెలిపారు. అంతకుముందు సగర ఉప్పర సంఘం నాయకులు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు విజయేందర్‌రెడ్డి, కౌన్సిలర్ రామప్ప, సగర ఉప్పర సంఘం జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, ఉపాధ్యక్షుడు రవి, నాయకులు వెంకటయ్య, ఆంజనేయులు, సగర మల్లేశం, గోనే ప్రవీణ్, శ్రీనివాస్, పాండు, సాయికుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మోసాలను ప్రజలకు తెలుపాలి

మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పోచాపూర్‌లో స్థానికులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

సిర్గాపూర్, జనవరి 20 : కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరిస్తూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణ పాఠం చెప్పాలని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పోచాపూర్ గ్రామానికి సందర్శించిన ఆయన స్థానికులతో కలిసి ఆత్మీయ పలకరింపులో పాల్గొన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలంతా కలిసి కట్టుగా పనిచేసి, అధిక స్థాయిలో సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలను గెలుపొందేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు శంకర్, మారుతి, నారాయణ, వీరయ్య, అంజ య్య, కృష్ణాగౌడ్, విఠల్, బసవరాజ్, సాయిలు తదితరులు ఉన్నారు.

సెల్‌ఫోన్, బైక్ కోసం యువకుడి హత్య

అందోల్, జనవరి 20 : వారం రోజుల కిందట అందోల్ మండల శివారులో జరిగిన దారుణ హత్య కేసును జోగిపేట పోలీసులు ఛేదించారు. నాదులాపూర్‌కు చెందిన కరన్‌ోళ్ల శ్రీనివాస్‌ను సెల్‌ఫోన్, బైక్ కోసం ఇద్దరు వ్యక్తులు దారుణంగా హత్య చేసినట్టు జోగిపేట సీఐ అనిల్ కుమార్ వెల్లడించారు. ఈ మేరకు సోమవారం సీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో హత్యకు గల కారణాలను వివరించారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. జోగిపేటకు చెందిన సద్దాం హుస్సేన్ (29) యూనిస్ (30)జోగిపేటలో మృతుడు శ్రీనివాస్‌తో పరిచయం ఏర్పడింది. కాగా అతడి బైక్, సెల్ ఫోన్ మీద కన్నేసి అతడిని హత్య చేసి వాటిని స్వాధీనం చేసుకోవాలని ప్లాన్ వేశారు. ముగ్గురు కలిసి తాలేల్మా శివారులో శ్రీనివాస్‌కు అధిక మోతాదులో కళ్లు తాగించి సెల్ ఫోన్, బైక్‌ను స్వాధీనం చేసుకొని అతికిరాతకంగా హత్య చేసి పరారయ్యారు. బైక్‌ను విక్రయించగా సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందుల కదలికలపై నిఘా పెట్టిన పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకొని విచారించగా, హత్య చేసినట్లు ఒప్పుకున్నారు. వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. ఎస్సై పాండు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్

రాయికోడ్, జనవరి 20 : ఇటీవల మృతి చెందిన బీఆర్ఎస్ నాయకుల కుటుంబ సభ్యులను అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ పరామర్శించారు. సోమవారం మండల పరిధిలోని సంగాపూర్‌లో పర్యటించి మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి, మాజీ ఉప సర్పంచ్ నాగేశ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. సంగాపూర్‌లో సుభాష్‌రెడ్డి మృతి పార్టీకి తీరనిలోటన్నారు. ఇందూర్ పీఏసీఎస్ చైర్మన్ హనుమంతు, రాష్ట్ర నాయకులు జైయి పాల్‌రెడ్డి, సాయికుమార్, వరం చైర్మన్ వీరారెడ్డి,వరం వైస్ చైర్మన్ తుకారం కురుమ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విఠల్, మాజీ ఎంపీపీ కో-ఆప్షన్ మెంబర్ అబేదాలి, మాజీ సర్పంచ్‌లు ఉన్నారు.

వక్ఫ్ బోర్డు ఆస్తులను పరిరక్షించాలి

జిన్నారం(బొల్లారం), జనవరి 20 : రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మాతుల్లా హుస్సేనీని బొల్లారం మున్సిపల్ యువజన నాయకులు అబ్దుల్ బషీర్ ఆధ్వర్యంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణకు కృషి చేయాలని చైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. కో – ఆప్షన్ సభ్యుడు మునీర్, యువజన నాయకులు మజీద్, బిలాల్, సదర్ కలీల్, తదితరులు ఉన్నారు.

షెడ్యూల్ ప్రకారం గ్రామసభలు నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్, జనవరి 20 : సంగారెడ్డి జిల్లాలో షెడ్యూల్ ప్రకారం మంగళవారం నుంచి నాలుగు రోజులపాటు గ్రామసభలు నిర్వహించనున్నట్లు చెప్పారు. గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. గ్రామసభల నిర్వహణకు సంబంధించి గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామసభల నిర్వహణ కోసం అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని మండల అధికారులకు సూచించారు. గ్రామ సభల నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని సూచించారు. ఎంపికైన లబ్ధిదారుల జాబితా ను పంచాయతీల్లో నోటీసు బోర్డులపై ఉంచాలని తెలిపారు. గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులను, అర్జీలను స్వీకరించాలన్నారు. గ్రామ సభల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో 56 దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. ప్రతి అర్జీపై తక్షణ చర్యలు తీసుకుని ప్రజల సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, జిల్లా అధికారులు, మండల అధికారులు తదితరులు ఉన్నారు.

'నిమ్జ్'కు సారవంతమైన భూములు ఇవ్వం..

అధికారులకు వినతి పత్రం అందజేసిన భూ బాధితులు

జహీరాబాద్ పట్టణంలోని నిమ్జ్ ప్రాజెక్టు కార్యాలయంలో డిప్యూటీ కలెక్టర్ రాజుకు వినతి పత్రాన్ని అందజేస్తున్న హద్నూర్ గ్రామ భూబాధితులు

జహీరాబాద్, జనవరి 20 : నిమ్జ్ ప్రాజెక్టు కోసం సేకరించే రెండు, మూడు పంటలు పండే సారవంతమైన భూములను అసలే ఇవ్వమని న్యాల్‌కల్ మండలం హద్నూర్ గ్రామ భూబాధితులు స్పష్టం చేశారు. ఇటీవల నిమ్జ్ ప్రాజెక్టు కోసం సంబంధిత అధికారులు గ్రామంలోని 288 ఎకరాల భూమిని సేకరించేందుకు నోటిఫికేషన్ జారీ చేశారు. 60 రోజుల్లో రైతులు తమ అభ్యంతరాలను తెలపాలని అధికారులు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. సోమవారం స్థానిక గ్రామానికి చెందిన నిమ్జ్ భూబాధితులు కలెక్టర్, జహీరాబాద్ నిమ్జ్ ప్రాజెక్టు డిప్యూటీ కలెక్టర్, ఆర్డీవో, న్యాల్‌కల్ మండల తహసీల్దార్‌లకు భూములను ఇవ్వమని వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ సారవంతమైన భూముల్లో రెండు, మూడు పంటలను సాగు చేసుకుంటామన్నారు. భూములపైనే ఆధారపడి కుటుంబాలను పోషించుకుంటామన్నారు. నిమ్జ్ ప్రాజెక్టు కోసం సేకరించే భూముల్లో ఎలాంటి పరిశ్రమలు నెలకొల్పుతారో ముందుగానే తెలపడం లేదని, వచ్చే పరిశ్రమాలు వెదజల్లే కాలుష్యంతో భూములు కలుషితమై, జంతువులు, ప్రజలు, అనేక రోగాలకు గురికావాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. నిమ్జ్ ప్రాజెక్టు కోసం సేకరించే జాబితా నుంచి తమ భూములను మినహించాలని వినతిపత్రంలో కోరారు. భూబాధితులు షబ్బీర్‌ఖాన్, నర్సింహారెడ్డి, మహేశ్, సంగారెడ్డి, జైపాల్‌రెడ్డి, సంగారెడ్డి, రాచన్న, అంజిరెడ్డి, రవీందర్ తదితరులు ఉన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి

జహీరాబాద్ లో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

జహీరాబాద్, జనవరి 20 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని తుక్కుగూడ జిల్లా పరిషత్ పాఠశాల హెచ్ఎం రాములుపై దాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని జహీరాబాద్ ప్రాంతానికి చెందిన ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. సోమవారం పలు ఉపాధ్యాయ సంఘాల పిలుపు మేరకు హెచ్ఎం రాములుపై జరిగిన దాడికి నిరసనగా జహీరాబాద్, న్యాల్‌కల్, మొగుడంపల్లి మండలాల్లోని పాఠశాలల ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే తగు చర్య లు తీసుకొని ఇలాంటి ఘటనలు జరగకుం డా చూడాలని, పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులకు రక్షణకల్పించాలని డిమాండ్ చేశారు. ఆయా మండలాలకు చెందిన ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సిర్గాపూర్‌లో..

సిర్గాపూర్ హైస్కూల్ వద్ద శాంతియుత నిరసన చేస్తున్న ఉపాధ్యాయులు

సిర్గాపూర్, జనవరి 20 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ హైస్కూల్‌లో జీహెచ్ఎం కంబాలపల్లి రాములుపై దాడిని ఖండిస్తూ సోమవారం సిర్గాపూర్ మండలంలోని వాసర్, సిర్గాపూర్, కడ్పల్ హైస్కూళ్ల వద్ద టీచర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి శాంతియుత నిరసన ఆందోళన వ్యక్తం చేశా రు. దాడికి పాల్పడిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని టీచర్లు డిమాండ్ చేశారు.

అభివృద్ధి పనులపై ఆరా..

వైఎస్సార్ కాలనీలో పార్కు పనులను పరిశీలిస్తున్న మాజీ జడ్పీటీసీబాల్ రెడ్డి

జిన్నారం (బొల్లారం) జనవరి 20 : బొల్లారం మున్సిపల్ పరిధిలోని 8 వార్డ్ వైఎస్సార్ కాలనీ, కేబీఆర్ కాలనీలో నిర్మాణంలో ఉన్న అభివృద్ధి పనులను బీఆర్ఎస్ నాయకుడు, మాజీ జడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. వైఎస్సార్ కాలనీలోని పార్క్ పనులతో పాటు కేబీఆర్ కాలనీలో సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించి త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అనంతరం స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కౌన్సిలర్లు బీరప్ప యాదవ్, స్థానికులు విజయ్ రెడ్డి, భుజంగరావు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి సన్మానం

బీఆర్ఎస్ నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డిని సన్మానిస్తున్న క్రీడాకారులు

గుమ్మడిదల, జనవరి20 : గ్రామీణ క్రీడలను వెలికి తీసి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడిని క్రీడాకారులు సన్మానించారు. సోమవారం మండల కేంద్రంలో ఇటీవల ఓపెన్ టూ ఆల్ క్రీడలు నిర్వహించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డిని వాలీబాల్, కబడ్డీ క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా క్రీడాకారులు మాట్లాడుతూ గతం లో కరోనా మహమ్మారి కారణంగా గ్రామీణ క్రీడలకు విరామం వచ్చిందన్నారు. తిరిగి బీఆర్ఎస్ నాయకుడు క్రీడాలను ప్రోత్సహించడానికి ఓపెన్ టూ ఆల్ క్రీడోత్సవాలను విజయవంతంగా నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహించారని సంతృప్తి వ్యక్తం చేశారు.

బడీడు పిల్లల గుర్తింపునకు చర్యలు

ఇటుక బట్టిల వద్ద బడీడు పిల్లలను గుర్తించిన సీఆర్‌పీ శివ కుమార్

సిర్గాపూర్, జనవరి 20 : మండలంలోని గ్రామాల్లో బడీడు పిల్లలను గుర్తించి చర్యలు చేపట్టినట్లు మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మండలంలోని సుల్తానాబాద్ శివారులో ఇటుక బట్టి వద్ద పని చేస్తున్న కార్మికుల పిల్లలను సీఆర్‌పీ శివ కుమార్ గుర్తించి స్థానిక పాఠశాలలో చేర్పించారు. పాఠశాలలో వంద శాతం అక్షరాస్యత సాధనలో భాగంగా మండలంలోని సీఆర్‌పీలు శివ కుమార్, ప్రకాశ్‌రావు, శోభ, క్రాంతి గ్రామాల్లో పర్యటించి డ్రాపౌట్ విద్యార్థులను గుర్తించిచర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి

మంత్రి దామోదర రాజనర్సింహ

మునిపల్లి, జనవరి 20 : విద్యార్థులు చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. సోమవారం మండలంలోని బుధేరాలోని మహిళా డిగ్రీ కళాశాలను మంత్రి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సం దర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకునేందుకు కావాల్సిన ఏర్పాట్లు నేను దగ్గరుండి చేస్తానని అన్నారు. బుధే రా కళాశాలల్లో అవసరమైన వసతులను మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని భరోసా ఇచ్చారు. కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేలా ఉన్నత అధికారులకు అదేశాలు జారీ చేశారు. కళాశాల అవరణలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. సంగారెడ్డి ఆర్డీవో రవీందర్ రెడ్డి, తహసీల్దార్ ఆశజ్యోతి ఉన్నారు.

మెట్రోరైలును ఇస్నాపూర్ వరకు పొడిగించాలి

మంత్రి దామోదర రాజనర్సింహకు వినతి పత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ

పటాన్‌చెరు, జనవరి 20 : మెట్రో రైలును మియాపూర్ నుంచి ఇస్నాపూర్ వరకు పొడిగించాలని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే కే సత్యనారాయణ మంత్రి దామోదర రాజనర్సింహకు వినతి పత్రం అందజేశారు. సోమవారం మెట్రో రైలు సాధన సమితి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కే సత్యనారాయణ ఆధ్వర్యంలో సంఘం సభ్యులు మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మియాపూర్ నుంచి ఇస్నాపూర్ వరకు మెట్రో రైలును పొడిగిస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఇస్నాపూర్ నుంచి పాశమైలారం పారిశ్రామికవాడకు నిత్యం లక్షమంది కార్మికులు వెళ్తున్నారన్నారు. శ్రామికులు, సాఫ్ట్‌వేర్ ఎంప్లాయీస్ ఈ ప్రాంతంలో నివసిస్తున్నారన్నారు. విధి నిర్వహణకు నిత్యం బస్సుల్లో, ఆటోల్లో, ద్విచక్రవాహనాలపై తిరుగుతున్నారన్నారు. సమయం, డబ్బు, ఇంధనం ఆదా చేసేలా మెట్రో రైలు ను అందుబాటులోకి తీసుకొని రావాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మియాపూర్‌నుంచి పటాన్‌చెరు వరకు మాత్రమే మెట్రో విస్తరిస్తామని చెప్పింద న్నారు. మం త్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. రుద్రారం శంకర్, అన్వర్ పటేల్, మెట్టు శ్రీధ ర్, చవ్వ రమేశ్ ఉన్నారు.

రాయికోడ్‌లో..

రాయికోడ్, జనవరి 20 : రాయికోడ్ మండలాన్ని అన్ని రంగాల ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తామని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. మండల కేంద్రమైన రాయికోడ్‌లో ఉన్న శ్రీవీరాభద్రేశ్వరాస్వామి ఆలయ కమిటీ చేర్మన్ కులికర్ణి ప్రభాకర్‌రావు, పాలక వర్గ సభ్యుల ప్రమాణ స్వీకారంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. జిల్లా గ్రంథాలయం చైర్మన్ అంజయ్య, ఎఎం సీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, నేతలు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కుల పరిరక్షణే ధ్యేయం

సభ్యులకు నియామక పత్రాలు అందజేస్తున్న వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్

జిన్నారం (బొల్లారం) జనవరి 19 : వినియోగదారుల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తానని నూతనంగా ఎన్నికైన జిల్లా వినియోగదారుల హక్కుల సంస్థ వైస్ చైర్‌పర్సన్ బొల్లారం మున్సిపాలిటీకి చెందిన గొల్లగూడ శారద అన్నారు. సోమవారం ప్రపంచ వినియోగదారుల హక్కుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు నల్ల మాసు శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో వైస్ చైర్‌పర్సన్‌గా గొల్లగూడ శారదకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక చైర్మన్ శ్రీకాంత్‌గౌడ్ మాట్లాడుతూ ఇప్పటికే సంస్థ 4 రా ష్ట్రాల్లో కార్యకలాపాలు ప్రారంభించిందన్నారు. త్వరలోనే దక్షిణ భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లో సంస్థ తరపున కార్యక్రమాలు ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు అరుణ, ప్రధాన కార్యదర్శి నాగమల్లేశ్వరరావు, సభ్యులు సోహెల్, ప్రభాకర్, జ్ఞానేశ్వరి, నవీన్, రమేశ్ పాల్గొన్నారు.

ఇండ్లస్థలాలు కేటాయించాలి

కలెక్టరేట్‌లో వినతి పత్రాలు చూపుతున్న మాచనూర్ గ్రామస్తులు

ఝరాసంగం, జనవరి 20 : మండల పరిధిలోని మాచనూర్ గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిని ఇండ్లస్థలాలకు కేటాయించాలని సోమవారం స్థానిక గ్రామస్తులు కలెక్టర్ వ ల్లూరు క్రాంతికి వినతి పత్రం అందజేశారు. గ్రామంలోని పలు వర్గాలకు చెందిన వారికి ఇండ్ల స్థలాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. గ్రామానికి చెందిన నిరుపేద ఎస్సీ, బీసీ, మైనార్టీలమైన మాకు సర్వే నెంబర్‌లోని 4 ఎకరాల భూమిని ఇండ్ల స్థలాలకు కేటాయించాలని కోరారు. అధికార పార్టీ నాయకుల అండదండలతో కొందరు ప్రభుత్వ భూమిలోకి వెళ్లకుండా తమను అడ్డుకుంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

అనంతారంలో అధికారుల సర్వే

గుమ్మడిదల, జనవరి 20 : మండలంలోని అనంతారంలో రెవెన్యూ, వ్యవసాయాధికారులు రైతు భరోసా, రేషన్ కార్డుల కోసం సర్వే చేపట్టారు. సోమవారం అనంతారంలో ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రావు, ఏఈవో ప్రవీణ బృందం సర్వే చేపట్టారు. గ్రామసభలు నిర్వహించి అర్హుల వివరాలను వెల్లడిస్తామని ఆర్ఐ తెలిపారు.

అదుపు తప్పి.. బ్రిడ్జికిందికి లారీ

■ క్యాబిన్‌లో ఇరుక్కున్న డ్రైవర్ ■ మూడు గంటలపాటు నరకయాతన

ప్రమాదంలో నుజ్జయిన లారీ

అందోల్, జనవరి 20 : గ్రానైట్ రాళ్ల లోడుతో వెళ్తున్న లారీ అదుపు తప్పి బ్రిడ్జిపై నుంచి కింద పడిన సంఘటన మండల పరిధిలోని సంగుపేట శివారులో సోమవారం చోటుచేసుకుంది. ప్రమాదానికి సంబంధించి స్థానికులు, జోగిపేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్తాన్‌కు చెందిన డ్రైవర్ షాకీర్, క్లీనర్ ధరమ్‌సింగ్ సోమవారం హైదరాబాద్ నుంచి గ్రానైట్ లోడుతో రాజస్తాన్ వెళ్తున్నారు. వారు ప్రయాణిస్తున్న లారీ సంగుపేట ఫ్లైఓవర్ బ్రిడ్జిపైకి రాగానే ఒక్క సారిగా అదుపు తప్పి, డివైడర్ పైకి వెళ్లి రెండు బ్రిడ్జిల మధ్య నుంచి కింద పడిపోగా, ముందు టైర్లు పైనే ఇరుకుపోగా, లారీ కిందపడి నుజ్జయ్యింది. దీంతో అందులో ఉన్న క్లీనర్ స్వల్ప గాయాలతో బయటపడగా డ్రైవర్ షాకీర్ ట్రాలీ ముందు భాగంలో ఇరుక్కుపోయాడు. దాదా పు మూడు గంటలు అందులోని ఉండి కేకలు వేస్తూ నరకయాతన అనుభవించాడు. అనంతరం అక్కడి చేరుకున్న పోలీసులు భారీ క్రేన్ సాయంతో లారీ భాగాలు పక్కకు జరిపి డ్రైవర్‌ను బయటకు తీసి చికిత్స నిమిత్తం జోగిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ప్రమాదం తెల్లవారు జామున జరగడంతో పెద్దగా వాహనాల రాపోకలు లేక పెను ప్ర మాదం తప్పింది. ఈ 161 జాతీయ రహదారిపై నిత్యం వందలాది వాహనాలు వెళ్తుంటాయి. కానీ తెల్లవారు జామున వాహనాలు రాకపోవడంతో పెద్దప్రమాదమే తప్పిందని స్థానికులు వాపోయారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేత గోవర్ధన్‌రెడ్డి

గుమ్మడిదల, జనవరి 20 : కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కడానికి ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలను ముందు అమలు చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా, రేషన్‌కార్డుల నమోదు కోసం ప్రతిగ్రామంలో క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి నివేదికలు తయారు చేస్తున్నారు. ఇది ఎంత వరకు న్యాయమని అన్నారు. గద్దెనెక్కడానికి బీఆర్ఎస్ పాలకులను విమర్శించిన అప్పటి కాంగ్రెస్ టీపీసీసీ రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన ఆరుగ్యారెంటీలను, 420 హామీలను ముందు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

23న జాబ్‌మేళా

జాబ్‌మేళా కరపత్రాన్ని అవిష్కరిస్తున్న టీఎస్ఐడీసీ మాజీ చైర్మన్ మహ్మద్ తన్వీర్

జహీరాబాద్, జనవరి 20 : మాజీ మంత్రి, దివంగత నేత ఎండీ ఫరీదుద్దీన్ జ్ఞాపకార్థం జహీరాబాద్ నియోజకవర్గంలోని నిరుద్యోగులకు ఉపాధి కల్పన కోసం జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు టీఎస్ఐడీసీ మాజీ చైర్మన్ మహ్మద్ తన్వీర్ తెలిపారు. మంగళవారం స్థానిక పట్టణంలోని స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జహీరాబాద్ ప్రాంత అభివృద్ధి కోసం మాజీ మంత్రి, దివంగతనేత ఫరీదుద్దీన్ హయంలో ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఈ నెల 23న పట్టణంలోని ఫ్రెండ్స్ ఫంక్షన్‌హాల్ నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు ఆయన జ్ఞాపకార్థం జాబ్ ఫెయిర్-కెరియర్-ఎ